ఈజీఎస్‌ను రైతులు ఉపయోగించుకోవాలి

కొల్చారం, ఆగస్టు 16 : జాతీయ ఉపాధి హామీ పథకం కింద అందిస్తున్న వ్యవసాయ అనుబంధ సేవలను రైతులు ఉపయోగించుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. కొల్చారం, వెంకటాపూర్ గ్రామాలను శుక్రవారం ఆయన సందర్శించారు. జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా పెంచుతున్న పండ్ల తోటలు పరిశీలించారు. వెంకటాపూర్‌లోని సంపద వనాన్ని పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న పండ్ల తోటల్లో నీటి మడుగు వంటి వ్యవసాయ అనుబంధ సేవలను రైతులు సద్వినియోగం

కొల్చారంలో పండ్లతోటను పరిశీలిస్తున్న డీఆర్‌డీవో శ్రీనివాస్‌రావు

చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో మహిపాల్‌రెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ సుదర్శన్, ఫీల్డ్ అసిస్టెంట్లు అంజయ్య, లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

పంట రుణ మాఫీ హామీని అమలు చేశాం

చిన్నశంకరంపేట, ఆగస్టు 16: ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన రెండు లక్షల రూపాయల రుణమాఫీ హామీని ప్రభుత్వం అమలు చేసిందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని రుద్రారంలో సీడీసీ రూ.7 లక్షల నిధులతో నిర్మించిన మున్నూరు కాపు సంఘం భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో కాంగ్రెస్ ప్రభుత్వం నాలుగింటిని అమలు చేసిందన్నారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ గంగానరేందర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాన సత్యనారాయణ మున్నూరు కాపు సంఘం మండలాధ్యక్షుడు నవీన్, మాజీ అరుణ ప్రభాకర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బిజేపి మండలశాఖ అధ్యక్షుడు రాజు సర్పంచ్‌లు రాజిరెడ్డి, లక్ష్మణ్ రమేశ్, సిద్దిరాములు, పడాల సిద్దిరాములు, మాజీ ఎంపీటీసీ శివకుమార్ నాయకులు ఏకేయాదవ, మనోజ్‌కుమార్, మధు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉండాలి

కౌడిపల్లి, ఆగస్టు 16 : కౌడిపల్లి మండలం దేవులపల్లి గ్రామాన్ని జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో జ్వరాలతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆకస్మికంగా గ్రామానికి చేరుకొని పరిసరాలను పరిశీలించారు. అనంతరం గ్రామం మధ్యలో పెంటకుప్పలు చెత్తా చెదారం, నీటితో నిండి ఉన్న బావులను చూసి అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలో ఎలాంటి అపరిశుభ్రత లేకుండా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. గ్రామంలో ధనలక్ష్మికి డెంగీ లక్షణాలు వచ్చాయనుకొని మెదక్ ఏరియా దవాఖాన చేరగా

గ్రామంలో పరిసరాలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో శ్రీరామ్

విషయం తెలుసుకున్న వైద్యాధికారి గ్రామానికి చేరుకొని వివరాలు తెలుసుకొని రక్తపరీక్షలు చేపట్టామని తెలిపారు. ఇంకా డెంగీగా నిర్ధారణ కాలేదన్నారు. ఆయన వెంటనే హెల్త్ సిబ్బంది ఉన్నారు.

డీసీఎం, లారీ ఢీ.. ఒకరి మృతి

నర్సాపూర్, ఆగస్టు 6 : డీసీఎంను వెనకాల నుంచి లారీ ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నర్సాపూర్ మండల కేంద్రంలో గురువారం రాత్రి జరిగింది. ఎస్సై లింగం తెలిపిన వివరాలు.. మహ్మద్ అమీన్ ఖాన్ డీసీఎంను నడుపుకొంటూ వెళ్తుండగా వెనుక నుంచి వస్తున్న లారీ డ్రైవర్ అజాగ్రత్తతో, అతివేగంగా నడుపుతూ డీసీఎంను ఢీకొట్టాడు. దీంతో డీసీఎం రోడ్డు పక్కన పుట్‌పాత్‌పైకి దూసుకెళ్లి ఉన్న విదుత్ స్తంభానికి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎం డ్రైవర్ మహ్మద్ అమీన్ ఖాన్ లారీలో ఇరుక్కుపోయి అక్కడిక్కడే మృతి చెందాడు. డీసీఎంలో ప్రయాణిస్తున్న జక్కపల్లి నర్సింహులు, సోమని వెంకటేశ్‌గౌడ్, సార శ్రీధర్‌కు తీవ్ర గాయాలు కావడంతో దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డిలోని దవాఖానకు తరలించారు. ప్రమాదానికి కారకుడైన లారీ డ్రైవర్ నల్గొండ జిల్లా ప్రాంతానికి చెందిన ఏర్పుల సైదులుగా గుర్తించారు. స్తంభానికి డీసీఎం ఢీకొనడంతో విద్యుత్ సరఫరాలో తీవ్ర అంతరాయం చేకూరింది. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై లింగం వెల్లడించారు.

చెరువులో మునిగి యువకుడు మృతి

చేగుంట, ఆగస్టు19: ఈతకు వెళ్లి చెరువులో మునిగి యువకుడు మృతి చెందిన ఘటన చేగుంట మండలం చందాయిపేటలో జరిగింది. చేగుంట పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన అచ్చంపేట మహేశ్ (23)గ్రామ సమీపంలోని చెరువులోకి ఈతకు వెళ్లగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. ఘటనా స్థలానికి శుక్రవారం చేగుంట పోలీసులు చేరుకొని మృతదేహాన్ని చెరువు నుంచి బయటికి తీయించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిస్థితి విషమించి వ్యక్తి మృతి

నిజాంపేట, ఆగస్టు 16 : మండలంలోని ఖాసింపూర్ గ్రామానికి చెందిన కుంట మల్లేశం(46) ఏడాది క్రితం బతుకుదెరువు కోసం కుటుంబ సభ్యులతో కలిసి మేడ్చల్ పట్టణానికి వలస వెళ్లాడు. బుధవారం మేడ్చల్ రూరల్ పోలీస్‌స్టేషన్ సమీపంలో రోడ్డు దాటుతుండగా బైక్ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. తీవ్రగాయాలు కావడంతో చికిత్స నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించి రాత్రి మృతి చెందినట్లు మృతుడి భార్య మంజుల తెలిపారు. మృతునికి కుమారులు సంపత్, సందీప్ ఉన్నారు.

వ్యక్తి అదృశ్యం

శివ్వంపేట, ఆగస్టు 16 : వ్యక్తి అదృశ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు.. మండలంలోని గోమారం గ్రామానికి చెందిన వరగంటి శంకర్ (40) అనే వ్యక్తి వ్యవసాయం చేసేవాడు. ఈ నెల 15న రాత్రి 6గంటలకు ఇంట్లో నుంచి బటయకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. రాత్రి చుట్టుపక్కల, తెలిసిన వారి వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. శుక్రవారం శంకర్ భార్య రేణుక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

గృహిణి ఆత్మహత్య

వెల్దుర్తి, ఆగస్టు 16 : కడుపునొప్పి భరించలేక గృహిణి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మాసాయిపేటలో శుక్రవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన జంగిటి స్వప్న (33) కొంతకాలంగా తీవ్ర మైన కడుపునొప్పి, అనారోగ్య సమస్యల తో బాధపడుతున్నది. చికిత్స తీసుకున్నా కడుపునొప్పి నయం కాకపోవడంతో నొప్పి భరించలేక శుక్రవారం ఉదయం ఇంట్లో చీరతో ఫ్యాన్‌కు ఉరి వేసుకొన్నది. స్వప్న తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన చేగుంట పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ముఖ్యమంత్రి మాటల్లో నిజం లేదు

శివ్వంపేట, ఆగస్టు 16 : రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ ఆగస్టు 15లోపు చేస్తానని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి మాటల్లో నిజం లేదని మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరు గ్యారెంటీ పథకాలు పూర్తిస్థాయిలో అమలుచేస్తే రాజీనామాకు సిద్ధమని చెప్పారని, ఇచ్చిన హామీలు అమలుచేయడంలో విఫలమైన సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడు రాజీనామా చేస్తాడా అని ఆయన దుయ్యబట్టారు. హరీశ్‌రావు ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి అని, సీఎం రేవంత్‌రెడ్డి భాష, మాట్లాడే తీరు పూర్తిగా పరిపక్వత లేదని మండిపడ్డారు. ఏడుపాయల దుర్గాభవాని మీద ఒట్టు వేసి మీరీ చెప్పావు కదా రుణమాఫీ ఏమైందన్నారు. కాంగ్రెస్ పరిపాలనను ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నాయకులు గ్రామాలలో ప్రజలు తిరగని వ్వని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వ్యంగ్యంగా మాట్లాడే విధానం మానుకొని ప్రజాపాలనపై దృష్టిపెట్టి గ్యారంటీ పథకాలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు.

నూతన మాస్టర్ ప్లాన్ అమలు చేయాలి

మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 16 : మెదక్ పట్టణానికి నూతన మాస్టర్ ప్లాన్ అమలు చేయాలని మున్సిపల్ కౌన్సిలర్, బీఆర్ఎస్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024లో నూతన మాస్టర్ ప్లాన్ నివేదికలు ప్రభుత్వానికి పంపినా కొన్ని కారణాలతో నిలిచిపోయిన ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్‌కు విశేష స్పందన

■ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్
■ జిల్లా నుంచి రాష్ట్రస్థాయికి 9 ఆవిష్కరణలు ఎంపిక

మెదక్ మున్సిపాలిటీ, ఆగష్టు 16 : మెదక్ జిల్లాలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో గ్రామస్థాయి నుంచి నూతన ఆవిష్కరణలను వెలికి తీయడానికి ఏర్పాటు చేసిన ఇంటింటా ఇన్నోవేటర్ ప్రాజెక్ట్‌కు విశేష స్పందన వచ్చిందని, గ్రామ స్థాయిలో విస్తరించేందుకు జిల్లా అధికారులు ఎంతో కృషి చేశారని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శుక్రవారం ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది ఇంటింటా ఇన్నోవేటర్-2024 ప్రాజెక్ట్ రాష్ట్ర వ్యాప్తంగా 560కి పైగా దరఖాస్తులు రాగా.. వాటిలో 170 ఆవిష్కరణలు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయని కలెక్టర్ అన్నారు. వీటిలో జిల్లాకు చెందిన 14 దరఖాస్తుల్లో 9 ఆవిష్కరణలు రాష్ట్రస్థాయిలో ఎంపికయ్యాయని ఆయన వెల్లడించారు. ఎంపికైన వాటికి రాష్ట్ర ప్రభుత్వం ప్రశంసా పత్రంతో పాటు రూ.వెయ్యి నగదు ప్రోత్సాహకం అందజేసి ప్రోత్సహించిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆవిష్కరణలు సమాజానికి ఉపయోగపడేలా మారాలని ఆకాంక్షించారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆవిష్కర్తలకు ప్రశంసా పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు, కలెక్టర్ రాహుల్ రాజ్

మెరుగైన వైద్యసేవలందించాలి

తూప్రాన్, ఆగస్టు 16 : రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం తూప్రాన్ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. దవాఖానలో పలు విభాగాలు, వార్డులను పరిశీలించారు. వైద్య సేవలకు వచ్చిన పలువురితో మాట్లాడి దవాఖానాలో అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైరల్ జ్వరాలతో దవాఖానకు వస్తున్న రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని, వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని సూచించారు. ఆయన వెంట దవాఖాన సూపరింటెండెంట్ అమర్ సింగ్, ఆర్డీవో జయ చంద్రారెడ్డి, వైద్యారోగ్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా పాలన సాగాలి

తూప్రాన్, ఆగస్టు 16 : రెవెన్యూ పాలన అత్యంత పారదర్శకంగా జరగాలని కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం తూప్రాన్ ఆర్డీవో కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో రికార్డుల నిర్వహణ, రెవెన్యూ, ల్యాండ్ మేనేజ్‌మెంట్, రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ తదితర విషయాలను ఆర్డీవో జయ చంద్రారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల పనితీరు ఆదర్శవంతంగా ఉండాలన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

పెద్దశంకరంపేట, ఆగస్టు16 : ఆపదలో ఆసరాగా సీఎంఆర్ఎఫ్ చెక్కు ఉపయోగపడుతుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని టెంకటి గ్రామానికి చెందిన అశోక్ వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి పేదవారికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రేయారెడ్డి, కోనం అంజయ్య, విఠల్. ప్రశాంత్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేటలో..

పాపన్నపేట, ఆగస్టు16 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన అన్ని హామీలను నిలబెట్టుకుంటుందని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు వెల్లడించారు. ఆయన గురువారంపాపన్నపేట మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 45మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడుగోవింద్‌నాయక్, సీనియర్‌నాయకులు ప్రశాంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లప్ప, శ్రీకాంత్ అప్ప, గౌస్, శ్రీనివాస్,రాము ,నరేందర్ గౌడ, కిషన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

శివ్వంపేటలో..

శివ్వంపేట, ఆగస్టు 16 : మండలంలోని చిన్నగొట్టిముక్ల గ్రామానికి చెందిన శేఖర్‌గౌడ్ భార్య జ్యోతి గతంలో అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ దవాఖానలో చికిత్స చేయించుకుని ప్రభుత్వపరంగా అందించే సీఎంఆర్ చెక్కు కోసం దరఖాస్తు చేసుకోగా రూ. 33 వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కును బాధిత కుటుంబానికి మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలమణి నరేందర్, ఏదుల్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ మేకల యాదిరెడ్డి, పైనం నర్సింహులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఆట వస్తువులు పంపిణీ

పెద్దశంకరంపేట, ఆగస్టు16 : మండలపరిధిలోని కమలాపురం గ్రామ అంగన్‌వాడీ కేంద్రానికి వారాహి ఇన్ఫ్రాటెక్ ప్రాజెక్ట్ వ్యవస్థాపకుడు విగ్రాంగౌరాగౌడ్ జ్ఞాపకార్థం సంస్థ యజమాని బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి విగ్రాం రాజన్‌గౌడ్ శుక్రవారం ఆట వస్తువులు పంపిణీ చేశారు. రూ.50 వేల విలువ చేసే ఆట వస్తువులు అందజేశారు. పిల్లలు ఆహ్లాద వాతావరణంలో చదువు కొంటారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్ రావు, కలాలి శ్రీనివాస్‌గౌడ్, కుంట్ల శ్రీనివాస్, తోట అంజయ్య పాల్గొన్నారు.

గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు

కౌడిపల్లి, ఆగస్టు16 : గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు తీసుకుంటున్నామని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఫణికుమార్ శుక్రవారం తెలిపారు. మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో 2004-25 విద్యా సంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బీపీసీ గ్రూపులు, 5నుంచి 9వ తరగతి వరకు (బ్యాక్‌లాగ్) ఖాళీ సీట్లను భర్తీ చేయడానికి అర్హత ఉన్న ఎస్టీ విద్యార్థుల నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నామన్నా. ఆసక్తి ఉన్న విద్యార్థులు తల్లిదండ్రులను వెంట తెచ్చుకొని ఒరిజినల్ ద్రువపత్రాలతో ఈనెల ఆగస్టు19న కౌడిపల్లిలోని పాఠశాలలో హాజరు కావాలని తెలిపారు.

బీడీ కార్మికులకు పనిదినాలు పెంచాలి

బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు బాలమణి

రామాయంపేట, ఆగస్టు 16 : బీడీ కార్మికుల పనిదినాలను కేంద్రం పరిశ్రమల యాజమాన్యాలతో మాట్లాడి పెంచాలని లేనిపక్షంలో ఇబ్బందులు తలెత్తుతాయని బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. శుక్రవారం రామాయంపేటలో విలేకరులతో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ విధానాతో బీడీ కార్మికులు రోడ్డెక్కే పరిస్థితి దాపురించిందన్నారు. నెలలో 12రోజులే పనులు కల్పించి బీడీ కంపెనీలు చేతులు దులుపుకుంటున్నాయన్నారు. కచ్చితంగా నెలలో 25 రోజులు బీడీ కార్మికులకు పనిదినాలను కల్పించాలన్నారు. వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో రాజమణి, రేణుక, అరుణ, సుమలత, నవనీత తదితరులు పాల్గొన్నారు.

బేకరీ నిర్వాహకులకు రూ.10 వేల జరిమానా

తూప్రాన్, ఆగస్టు 16 : పట్టణంలోని ఫేమస్ బేకరీలో తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్ సిబ్బందితో కలిసి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీల్లో బేకరీ ఉత్పత్తుల తయారీకి ఉపయోగించే ముడి సరుకులు కాలం చెల్లినవిగా గుర్తించి, బేకరీ నిర్వాహకులకు రూ. 10 వేల జరిమానా విధించారు. హోటళ్లు, రెస్టారెంట్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, బేకరీల్లో తయారు చేసే ఉత్పత్తులు పరిశుభ్రమైన వాతావరణంలో తయారు చేయాలని, కాలం చెల్లిన, పాడైన వస్తువులు ఉపయోగిస్తే జరిమానాతో పాటు

బేకరీలో కాలం చెల్లిన పదార్థాలను చూపుతున్న కమిషనర్ మొయిజుద్దీన్

కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

చోరీల నివారణకు పకడ్బందీ చర్యలు

పాపన్నపేట, ఆగస్టు16 : ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల ఆలయ రక్షణ , చోరీల నివారణ కోసం కమిటీని ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని ఎస్పీ ఉదయ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏడుపాయల ఆలయాన్ని సందర్శించారు. ఇటీవల జరిగిన చోరీ తీరును పరిశీలించారు. ఆలయం వద్ద చోరీల నివారణ, పరిసరాల ప్రాంతాల పరిరక్షణ కోసం పకడ్బందీ చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అనంతరం ఈవో కృష్ణప్రసాద్ తో పోన్‌లో మాట్లాడారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. మెదక్‌డీఎస్పీ ప్రసన్నకుమార్, రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ఉన్నారు.

పురపాలిక పరిశుభ్రతే ప్రధాన లక్ష్యం

రామాయంపేట, ఆగస్టు 16 : రామాయంపేట మున్సిపాలిటీలో ఉన్న 12 వార్డులను ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచాలని చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మి, కమిషనర్ దేవేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్‌లో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పలు వార్డులను పరిశీలించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ.. వర్షాకాలం మూలంగా సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఎక్కువగా ఉంటుందని, మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణవాసులు ఎక్కడైనా పరిశుభ్రత లోపిస్తే ఫోన్ ద్వారా సిబ్బంది, వార్డు కౌన్సిలర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. తక్షణమే సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. చిన్న పిల్లలను బయట ప్రాంతాలకు పంపించ వద్దన్నారు. వార్డు ప్రజలకు ఇంటికి ఐదు చొప్పున మొక్కలను అందజేశారు .మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు దేమే యాదగిరి, గజవాడ నాగరాజు, బొర్ర అనిల్, చింతల భవాని, మల్యాల కవిత, చంద్రపు శోభ, చిలుక గంగాధర్, సుందర్‌సింగ్, బీఆర్ఎస్ నాయకులు కొండల్‌రెడ్డి, మల్యాల కిషన్, దేవుని రాజు, మేనేజర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వార్డులో దోమల నివారణకు పిచికారీ చేయిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

రామాయంపేట, ఆగస్టు 16ః రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందిన సంఘటన రామాయంపేట శివారులోని జాతీయ రహదారి వద్ద శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. రామాయంపేట పోలీసుల కథనం ప్రకారం నార్సింగి మండలం జప్తి శివనూరు గ్రామానికి చెందిన సయ్యద్ మధార్(55) ఆయన భార్య బేబి ఇద్దరు కలిసి ద్విచక్ర వాహనం మీద దౌల్తాబాద్ మండల కేంద్రంలో వారి బంధువుల అంత్యక్రియలకు వెళ్లి బైక్‌పై వస్తున్నారు. తిరుగు ప్రయాణం మార్గమధ్యంలోని రామాయంపేట శివారులో కామారెడ్డివైపు నుంచి వచ్చిన గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సయ్యద్ మధార్ అక్కడికక్కడే మృతి చెందగా మృతుడి భార్య బేబీకి తీవ్ర గాయాలు తగిలాయి. వెంటనే 108 సిబ్బంది అంబులెన్సులో రామాయంపేట ప్రభుత్వ దవాఖానకు తరలించడంతోనే అప్పటికే మధార్ మృతి చెందాడు. మృతుడి భార్య బేబీకి వైద్యులు చికిత్సలు చేస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మళ్లీ మొదటికొచ్చిన ఆలయ దారి సమస్య



గ్రామస్తులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీనివాస్‌చారి

శివ్వంపేట, ఆగస్టు 16 : శివ్వంపేట మండలం బిజిలీపూర్ గ్రామంలో ఆలయ దారి సమస్య మళ్లీ మొదటికొచ్చింది. గ్రామంలో గత కొన్ని రోజులుగా నెలకొన్న దుర్గమ్మ పోచమ్మ ఆలయ భూములపై శుక్రవారం మళ్లీ గ్రామంలో వివాదం నెలకొంది. గ్రామంలో ఉన్న లింగమయ్య, దుర్గమ్మ తల్లి, పోచమ్మ తల్లి ఆలయాలకు వెళ్లడానికి సంబంధించిన దారి విషయంలో గత నెల 24న తహసీల్దార్ శ్రీనివాస్ చారి, గిర్దావర్ కిషన్, ఎస్సై మహిపాల్ రెడ్డి సమక్షంలో సమస్యను పరిష్కారం చేసి ప్రధాన రహదారి నుంచి దుర్గమ్మ ఆలయం, వరకు 30 ఫీట్లు స్థలం, గుడి వెనకాల 20 ఫీట్ల స్థలాన్ని విడిచిపెట్టటకు ఇరువురి సమక్షంలో ఒప్పందం చేసుకొని అధికారులతో కొబ్బరికాయలు కొట్టించిన గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. అది మూన్నాళ్ల ముచ్చటే అయింది. తహసీల్దార్ దుర్గమ్మ ఆలయ భూముల సమస్య పరిష్కారం కాకుండా పట్టాదారులమని చెప్పుకుంటున్న వారికే వత్తాసు పలుకుతున్నారని, గ్రామస్తుల ఆవేదనను పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడ్డారు. పురాతన ఆలయానికి ఇప్పుడు దారి లేదనడం ఏంటని, గ్రామంలో నుండి వెళ్లడానికి బయలుదేరిన తహసీల్దార్ కారును గ్రామస్తులు అడ్డు కున్నారు. సమస్య పరిష్కరించి వెళ్లాలని పట్టుబట్టారు. ఆలయానికి గత నెలలో అందరి అధికారులు, గ్రామస్తుల సమక్షంలో జరిగిన 30 ఫీట్లు స్థలం వదలాల్సిందేనని గ్రామస్తులు నిరసన తెలిపారు. దుర్గమ్మ ఆలయ స్థల వివాదాన్ని రెండు, మూడు రోజుల్లో పరిష్కరిస్తామని తహసీల్దార్ శ్రీనివాస్ చారి గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో శాంతించారు. కార్యక్రమంలో గిర్దావర్ కిషన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

వివాహిత అదృశ్యం

తూప్రాన్, ఆగస్టు16 : తల్లిగారింటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లిన వివాహిత అదృశ్యమైన ఘటన తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. తూప్రాన్ ఎస్సై-2 యాదగిరి తెలిపిన వివరాలు.. తూప్రాన్ మండలం నర్సంపల్లికి చెందిన మూగవాడైన జింక రవికి, వర్గల్ మండలం అనంతగిరి పల్లికి చెందిన అనితతో 15 ఏండ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులున్నారు. ఆగస్టు 14న మధ్యాహ్నం 3 గంటల సమయంలో తన తల్లిగారి ఊరైన అనంతగిరి పల్లికి వెళ్లి వస్తానని బయలుదేరింది. రవి అన్న జింక కిష్టయ్య తన బైకును రవి పెద్ద కుమారుడు భానుప్రసాద్‌కు ఇచ్చి నాచారం వద్ద దింపి రమ్మని చెప్పగా, అనిత నర్సంపల్లి శివారులోని బోయిని యాదగిరి పాలం వద్ద దిగి భానుప్రసాద్‌ను వెళ్లిపొమ్మని చెప్పింది. అదేరోజు సాయంత్రం 5 గంటలకు అనిత ఫోన్ నంబర్‌కు ఫోన్ చేయగా అనంతగిరిపల్లికి చేరుకున్నట్లు తెలిపింది. ఈ నెల 15న ఉదయం అనితతో మాట్లాడేందుకు ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో అనంతగిరిపల్లికి వెళ్లి చూడగా అక్కడికి అనిత రాలేదని తెలియడంతో, చుట్టుప్రక్కల బంధువులు, తెలిసిన వారి ఇండ్లలో వెతికినా ఆచూకీ లభించకపోవడంతో తూప్రాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి బావ జింక కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్ల